# 'పెళ్ళికంటె వేరేమార్గం....లేదు'

'మధుమూర్తి' కొత్తరకం కథ

తీరని కోరికలు

పదిసంవత్సరాల క్రితం జరిగిన చరిత్రను సింహావలోకనం చేసుకోవడమంటే కష్టంగానే వుంది. యువక ఆశయాలు యవ్వనోద్రేకాలు ఈరెండూ ఏనాడుకావాలంటే ఆ రోజు ఆచరణ లోకి రమ్మంటే వస్తాయా? ఎందుకురావూ? పట్టుదల, బలం, దీక్షఉంటే వెంట్రుకలు నెరసినా పదహారేళ్ళ వయస్సులోని ఉత్సాహాన్ని పొందవచ్చు. ఆ భావంతోనే నేను నాచరిత్రలోని వివిధ ఘట్టాల్ని మీకు అందజేయదలచు కున్నాం.

నేను యం. బి. బి యస్ డిగ్రీని పుచ్చుకున్న క్రొత్త రోజులు ఆరేళ్ళ బాటు హాయిగా తీయని కలలు కంటూ, తీయనినన్ని వేళాల్ని అనుభవిస్తూ మద్రాసునగరంలోజీవితాన్ని గడిపాను వృత్తి విద్య నేర్చుకునే వయస్సులోని భావాలు విచిత్రంగా ఉంటాయి, విద్యాభ్యాసం కనుక విద్యార్థిగానే నన్ను లోకం ఎంచుతుంది, కాని ఒకఏడాది గడచినకొద్దీ నేను లోకాన్ని మరామ్మతు చేయడానికే తయారౌతున్నాననే పెద్దరికం నాలో పొంగుతూండేది. శస్త్ర చికిత్సలో శరీరాల్ని నయంచేయగల శక్తి నాలో ఏర్పడిన నాటికే నాలో ఎన్నో విచిత్రానుభవాలు కలిగాయి. మద్రాసు జీవితం అంత [illegible] నగర లోని డాక్టర్ పరీక్షాభ్యాసం నాలో క్రొత్తక్రొత్త భావాలకి భావాలను ఆచరణలోపెట్టి అనుభవించ గలిగేందుకు అవకాశాలు నాకు కలిగించాయి, నా చుట్టూ తెల్లవారితే నాలాగే జీవితాన్ని ఆనారోగ్యులకు మందులివ్వడంతోనే గడప నిశ్చయించుకున్నంత సోదరీమణులు స్వేచ్ఛగా స్వతంత్రా స్వైరవిహారం చేస్తూంటారు. ఆడ విద్యార్థులలో కూడా నాకో కలిగిన ద్వివిధవిభావాలూ మెలగుతూంటాయి వాళ్లూ భవిష్యత్ జీవితాల్ని వాళ్ళిష్టం వచ్చినట్లు గడపడానికి ఈకాలేజీ వాతావరణంలో ఉండగానే నిశ్చయించు కుంటారు, అంచేత మగ ఆడ విద్యార్థులంతా చదువుకుంటున్న పెద్ద మనుష్యులు.

పరీక్ష ప్యాసయిన వెంటనే నేను మా స్వగ్రామం వెళ్ళాను నా ఆగమనంతో మా ఇల్లంతా పండుగలా ఉంది, నన్ను అభినందించ డానికి వచ్చిన మిత్రులు నాతో పనివున్న బంధువులు, నాపై ఆశతోవున్న విద్యార్థినులు. యువతులు అంతకంటె ముఖ్యంగా నాలుగువందల మైళ్ళనుంచి ఏంతో ఆశతోవచ్చిన మా మేనమామ వెంకట్రావూ ఇంటినిండా కలకల్లాడు తూన్నారు

నాకు ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవాలనిలేదు. కాని నాఆశలు సఫలీకృత మవాలంటె పెళ్ళికంటె వేరేమార్గం మరోకటి కనిపించలేదు కాని పెళ్ళి అన్నది అంతవ్యాపార సంస్థగా పరగణించుకునే బలహీనతకూడా నాలో నాటుకుని పోలేదు. ఈ అడ్డకత్తెరలో పడి నలిగి పోతున్నాను ఈ నలుగుడుకు మరో కారణంకూడా ఉంది. అదే నాప్రణయసమస్య. పెళ్ళి విషయం చెప్పబోయే ముందు ప్రణయ ప్రసంగాల్ని కూడా మీకుచెప్పితే నా బాధల్ని మీరు అర్థం చేసుకుంటారు,

# ★ 'ఆ ప్రేమకి నేనూ నా పద్దెనిమిదవయేట లొంగిపోయాను'

ప్రేమ అన్నపదంలో రెండే అక్షరాలు ఉన్నాయి గాని అది రెండేరెండు వ్యక్తుల్ని యువతిని యువకుణ్ణి అదః పాతాళానికైనా లాగగలదు. అమరసుఖాల సీమకైనా ఎత్తుకొని పోగలదనే అంటాను ఆప్రేమ ప్రతీయువతీ యువకుల్లోనూ మనం పుట్టినంత సహజంగానే ఉద్భవిస్తుంది. ఒక ఆప్తమిత్రుణ్ణో స్నేహితురాలిలోనో ఆకర్షిస్తుంది. రెండు లింగాలకు చెందిన వ్యక్తులను ఒకటిగా దగ్గరకులాగే ఆయస్కాంతమే ప్రేమ. ఆ కలయికకు బీజాలు చల్లబడగానే విరహం మొక్కలై వివాహంఅనే పువ్వు పుష్పించేవరకూ ఆప్రేమ గ్రుడ్డితనాన్ని పొందుతూ అగ్ని నీరు వాయువు. వీట వింయ తాండవాన్ని లెక్క చేయదు ఇంతటి మహత్తరమైన వస్తువే ప్రేమ దీనికి సాటి జీవితంలో ప్రపంచంలో మరొకటి లేదు.

ఆ ప్రేమకి నేనూ నా పద్దెనిమిదవయేట లొంగిపోయాను. అందుచేతనే నేను డాక్టరీ పరీక్షకు మద్రాసు నగరం రావాల్సివచ్చింది అంతకు పూర్వమే మా రెండుహృదయాలూ గాఢంగా హత్తుకుని పోయాయి. శాశ్వతంగా "మంజుల నాదే"నని నిశ్చయంగా కాలాన్ని గడుపుతున్నా. నా ప్రణయజీవనంతో నాజీవితమే ఆనందమయం కాగలదని నేనెంతో ధైర్యపడ్డాను. ముందు జవేసాను! మంజుల, నేను ఒకేక్లాసు ఒకే డివిజను ఒకే స్టడీరూములో నిజం చెప్పాలంటే ఒకే మంచంమీద మేమిద్దరం రెండేళ్లు హాయిగా ప్రణయనౌకను సాగించాం. మూడవ సంవత్సరములో మేమిద్దరం ప్రవేశించామనగానే మాఅమర ప్రేమను చూసి ఏదేవతలు ఓర్వలేక పోయారో తెలియదు గాని మా ఇద్దరిమధ్యా ఎడబాటు కలిగింది. ఆ సంఘటన మీకూ చెబుతాను. మంజుల నేనూ డాబామీద పండువెన్నెల్లో నిండు చంద్రుని సమక్షంలో ప్రేమ పాఠాల్ని అభ్యసిస్తుండగా "మంజూ!" అనే కేక వినిపించింది ఆ పిలుపు ఎవరిదో కాదు - మంజుల తండ్రిగారిదే అయితే ఆపిలుపును నేనూ ఇంతవరకు ఎన్నోసార్లు విన్నాను కాని ఆనాటి స్వరంలో ఏదోతెలియని ఆగ్రహం నిర్ణయంఇమిడి ఉన్నట్లునాకు అర్థమైంది

మంజుల నేనుఆశ్చర్య పడ్డాం. ఆమె మెల్లగ ముంగురులను సరిదిద్దుకుంటూ తండ్రివగ్గర వెళ్ళింది "మమా' ఒక అరగంటలోనే వస్తా ఈ లోగా ఏపుస్తకాల్నయినా తిరగ వేస్తూండు" అంటూ ఆమె క్రిందకు వెళ్ళింది. నాకు మంజుల ఆమె తండ్రి ఇద్దరి పదధ్వనులు డాబా దిగినంత వరకూ వినిపిస్తూనే ఉన్నాయి

మేమిద్దరం కలిసి చదువుకోవడం, కలిసి తిరగడం కోటేశ్వరరావుగారికి ఆనందదాయకంగానే ఉన్నట్లు మధ్య మధ్య మంజు నేను మాట్లాడుకునేటప్పుడు అనుకుంటూండే వాళ్ళం. మంజు కూడా చాలా సునిశితభావంతో "నీఅంతటి అందమైన అల్లుణ్ణిమాస్తే ఏనాన్నకి సంతోషంగా ఉండదూ?" అనేది ఆమాటకి నేనెంతగాపొంగిపోయేవాణ్ణో లెక్కలేదు,

కానినేడు మేంఇద్దం డాబామీద ఉండగా ఆమెను పిలిచేటంతటి సంస్కార విహీనత ఆకోటేశ్వర్రావుగారికో ఎలాప్రవేశించిందో నాకు అర్థం కాలేదు. ఏదో మహత్తరమైన విషమ సమస్య లేకుండా ఉండదని అనుకుంటూనే యున్నాం. ఈలోగానే ఏదో బ్రహ్మాండంమీద అరగంట కాలాన్ని ఆచంద్రుణ్ణి చూస్తూ ఆబింబంలో మంజుల ప్రతిబింబాన్ని చిత్రించుకుంటూ గడిపాను.

# ★★★ 'మధూ, నన్ను మరచిపో' అంటూ ఆమె వెళ్ళిపోయింది

"మధూ!" అనేపిలుపువినిపించింది. అది మంజులస్వరంకాదు. చిలిపితనాన్ని చిందిపోసే వయస్సులో ఉన్న ప్రియంవద పలుకులు. ఆమెకు మా ప్రేమభావాల బరువును అర్థంచేసుకునే వయస్సు లేదు. కాన్వెంటు స్కూల్లో జాకెట్టు తొడుక్కునే చదువునే సాగిస్తోంది. ఆమెతిన్నగా నావద్దకు పరుగెత్తుకుంటూ వచ్చింది

"మధూ! ఏమిటి ఆలోచిస్తున్నావ్?" అని ప్రశ్నించింది.

"అదిగో—ఆ మేఘాలచాటునకు పోయిన చంద్రుని అవస్థను చూస్తున్నా'' అన్నాడు

'ఆ చంద్రుని అవస్థనాకేం తెలీదుగాని ముందు మా అక్క అవస్థని అర్థంచేసుకో " అంది

"ఏం.. మీ నాన్నగారేమంటున్నారు?''

"మా పెదబావ అమెరికానుంచి వస్తాట్ట రాగానే మంజుని పెళ్లి చేసుకుంటాట్ట ఈరోజే ఉత్తరంవచ్చింది "

"మీ అక్క ఏమంటోంది." అన్నా ఆతురతతో.

"మా అక్క అతణ్ణి పెళ్లిచేసుకోనంటోంది నిన్నే పెళ్లి చేసుకుంటుందట" అంది ప్రియంవద

"మరి మీ నాన్న ఏమంటున్నారింకా?" అని ఎంతో గాభరాతో ఆమెను ప్రశ్నించాను

''ఆతనికి మాట ఇచ్చాను, మాట తప్పడం నామతంకాదు.. ఆతన్ని పెళ్లిచేసుకుని తీరాలి అంటున్నారు'' అంది ప్రియంవద.

మరికొన్ని నిమిషాలకే మంజుల మెట్లను లెక్కపెట్టుకుంటూ డాబా మీదకు వచ్చింది అక్క ఆగమనంతో ప్రియంవద తుర్రున పారిపోయింది నా ప్రక్కనే కూచుని ఉందికాని ఆమె చూపులకు నేనూ చంద్రుడూ నోచుకోలేదు. ఆమె ముఖాన్ని బట్టి ఆమెలో ఎన్ని తీవ్రశక్తులు పోరాడుతున్నాయో గ్రహించాను నాకు నోటమ్మట మాటలు పెకలటంలేదు ఆమెకూడా అదే బాధతో పెనగులాడుతోంది.

ఆఖరికి నేనే నాలికను తడిచేసుకుని 'మంజూ' అన్నా దీనంగా నా పిలుపు ఆమె చెవిలో పడీ పడడంతోనే "మధూ" అంటూ భోరునఏడుస్తూ నాఛాతీపై తలనుదాచుకుంది పదినిమిషాలు ఇలాగే గడిచాయి.

ఆమె కన్నీటితో నా గుండె కూడా కరిగింది. ఆమె ముంగురులను సరిదిద్దుతూ "మంజూ! విషయం చెప్పకుండా ఏడుస్తావేం?" అన్నా!

"ప్రియ చెప్పలేదా?" అని ఆమె అడిగింది

"చెప్పింది" అన్నా,

అంతే ఆమె ఒక్కఉదుటునలేచి "మధూ! నన్ను మరచిపో" అంటూ ఆమె వెళ్లిపోయింది. ఇంక నాకు ఆ ఇంట్లో ఉండే అర్హత ఎక్కడిది? నేనూ లేచాను.

నా గది చేరుకునేలోగా గడచిపోయిన మా సౌఖ్యదినాలు నాలో తెరలు తెరలుగా ప్రవేశించి నన్ను వేధిస్తున్నాయి ఈ ప్రణయచ్యుతిలోనే నా జీవితమే చ్యుతిని పొందక తప్పదని భావించాను. మంజుల మందుగా ప్రేమతో తండ్రితో నిర్భయంగా మా ప్రణయ వివాహవిషయం చెబితే ఎంతో ఆనందంతో అంగీకరించాడు. పరీక్షలవగానే పెద్దలసమక్షంలో మిమ్మల్ని భార్యాభర్తలుగా చేస్తానని మాట ఇచ్చాడు. ఆ ధీమాతోనే మేం నిర్భయంగా ఇతర ప్రేమికులకు కంటగింపుగా ఒకే మంచం మీద పరీక్షలకు చదువు

# ★ మనసులు కలియని మనువుకి.... మంజుల ఎలా లొంగిపోయింది?

తూన్నాం అవన్నీ ఇప్పుడు స్వప్న సుఖాలే అయాయి కోటేశ్వరరావుగారు ముందుగా మాట ఇచ్చాడు కాని దీనికి అంతగా బరువును ఎందుకు ఇవ్వలేక పోయాడు? మంజుల భవిష్యత్ జీవితం ప్రేమమయంగా సాగుతుందా? నాతో పంచుకోలేని ఆనందాన్ని ఆమె మరొక అపరిచితునితో అనుభవించగలదా? మనసులు కలియని మనువుకి కోటేశ్వరరావంతటి సంస్కారివ్యక్తి మంజులవంటి బాధ్యతగల యువతి ఎలా లొంగిపోగలుగుతారో నాకే ఆశ్చర్యంగా వుంది! బహుశా అమెరికా విదేశయానంనుంచి విజయచిహ్నాలను గర్వంతో ధరించుకుని వచ్చేవ్యక్తికి వీరిరువురు తలవొగ్గవలసిన మరొకచిక్కు వచ్చిందేమో!!

అలాంటిదే వచ్చి ఉంటుంది. లేకపోతే మంజుల మరునాటి ఉదయమే నన్ను కాలేజీకి పోవద్దని పార్కుకు పోదామని లాక్కువెళ్ళింది "మధూ! నేను నువ్వూ విధికి తలవొగ్గాల్సిన పరిస్థితి వచ్చింది. అందుచేత ఆవిషమ సమయం వచ్చేవరకూ నేను నీతో ఆనందించకుండా ఉండలేను. అందుచేత నువ్వు విశాల దృక్పథంతో బానిసగా మారిపోయే ఈ మంజుల కోరికను తిరస్కరించకు" అని ఆమె వాపోయింది.

నాకూ ఏమీతోచని సందిగ్ధావస్థ వచ్చింది ఒకమూల కొలది రోజులపాటు మాత్రం నా సమక్షంలో ఉండబోతూన్న మంజులను ఇంకా బాధపెట్టడం ఎందుకని సందేహం కలుగుతోంది- మరొకమూల "తిరిగి నీవు ఏనాడూ ఏ హృదయాన్ని ఇంత గాఢంగా దొంగిలించ లేవు. ఏ భౌతిక స్వరూపాన్ని ఇంత మనసారా ముద్దిడ లేవు- అలాంటి యదార్థ ప్రణయదేవత నీ ఎదుట మోకరిల్లి ఉంటే తిరస్కరించి సౌఖ్యాన్ని కాలద్రోసుకుంటావేం అని ఆత్మ బోధిస్తూంది. ఈ రెండింటికంటె ముఖ్యమైనది—నేనే మంజుల, మంజులే నేను అనే ప్రేమైకవాక్యం అనతి కాలంలోనే నీటిలోని వ్రాతలా మారిపోనున్నది. ఆ వ్రాత చిరస్థాయిగా ఆమె హృదయ ఫలకంమీద నీ హృదయంలోనూ ముద్రింపబడేటట్లు ఈస్వల్ప కాలంలోనే ఆమెను ఆదరించు, ఆమె కోర్కెలను నెరవేర్చు. ఆమె విచారగ్రస్తమైన హృదయానికి నీ ముద్దులతో వెచ్చని కౌగిళ్ళతో సంతోషాన్ని అందించు!

ఈ వాక్యాలు నా చెవిలో ఏ కర్ణపిశాచో ఊదినట్లుగానే ఉన్నాయి ఆ పైశాచిక ఆనతిని అతిక్రమించలేక పోయాను. మా పరీక్ష అయ్యే వరకూ నేనూ మంజుల కలియని రోజులేదు. చూడని సినిమాలేదు. అనుభవించని అంశంలేదు. ఆమెకు నాయావత్ శరీరాన్ని అంకితంచేశాను. నా హృదయాన్నంతనీ ఆమెయే చిదిమి పోసుకుంది. ఆమె సౌందర్యమంతా నాచేతిలోనే నగిషీలను చెక్కించుకుంది. ఆమె ప్రణయారాధనంతా నాభౌతిక వాంఛలతో నీరాజనంతోనే ముగిసేది.

* * *

ఆమే నేనూగడపిన పగళ్లూ రాత్రుళ్లూకూడా నన్ను ఒకచక్కని ఊహ వెంటాడుతూండేది. కాశీకి వెళ్ళినప్పుడు ఏదో ఇష్టమైన పదార్థాన్ని రుచిచూడటం త్యజించాలని పెద్ద లంటారు. రేపు కాశీ చేరతాననగా అతిప్రీతికరమైన మామిడి పండును విసర్జించడానికి శపథం చేయదలచుకున్న ఒకభక్తుడు నేడు కడపటిసారిగా కొత్తపిల్లి కొబ్బరికాయను ఎంతో ఆప్యాయంతో ఆతో దుఃఖంతోటెంక తొక్క, పీచురసాన్ని పీల్చి పిపి

## ★ మంజుల ఆశ అంతం.... గడ్డుదినాలు ప్రారంభం

చేసినట్లుగానే నేను రేపటినుంచి శెలవులనగా నేటివరకూ మంపులను ఆశతో, ఆవేదనతో అనుభవించా. వదల్లేక—వదల్లేక అమెవద్ద ప్లాట్ ఫారం మీదకూడా కడసారిగా ఒకముద్దును దొంగిలించాను. కమెకన్నీటి బిందువుల్లోని ప్రతి అణువూ ముల్లులా ఇప్పటికీ నాఛాతీని గ్రుచ్చుకుంటూనే ఉంది,

శరవేగంతో కలకత్తా మెయిలు మాపట్టణంలో అడుగుపెట్టింది. నేను మాయింట్లో అడుగు పెట్టేసరికి మా ఇల్లంతా పండుగలా ఉంది. జనాభా అంతా నా ఆగమనం కోసం ఆశతో ఎధురు చూస్తున్నవారే! నేను ఏపరిస్థితిలో ఏ మనస్తత్వంతో ఇంటికి చేరానో! ఆ జనాభాకి తెలియదు వారి ఊహలన్నీ నన్ను అల్లునిగా తయారుచేయాలనే ప్రధానవిషయం చుట్టూ గిరగిరా తిరుగుతున్నాయి.

నాపెళ్ళి వ్యాపార సంస్థగనే ఎందుకు తయారవ బోతోందోకూడా మీకు చెప్పదలచుకున్నాను. మానాన్నకి నెలకి మూడువందలు జీతమైనా నా చదువుకే ఇంతవరకూ ప్రతినెలకీ వంద రూపాయలు ఖర్చవుతూండేది- మిగిలిన జీతంలో ఉద్యోగపధవి హోదాను సంసారాన్ని గడపడం ఆయనకు కష్టంగానే ఉండేది. అప్పులకి చేతులు చాచడం మానాన్న ఎన్నడూ నేర్చుకోని పాఠం. అంచేత తాతలుగడించి మిగిల్చిపోగా వున్న భూమినీ ఇంటినీ చాలతక్కువ వెలల కాలంలో అమ్మివేశాడు. అతనంతో నాచదువు ఇద్దరి చెల్లెళ్ళ వివాహాల వైభవం ముగిసాయి పట్టాలను పొందకపోయినా మా చెల్లెళ్ళ పెళ్ళిళ్ళకి నావైద్యపట్టాకై వ్యయపరచిన సొమ్మే ఖర్చయింది వరకట్నాల విలయతాండవం ఏనాడు తగ్గుతుందో నాకు నేటికీ అర్ధం కావటంలేదు.

అయితే నేను నాపెళ్ళి సమయంలో వరకట్నాన్ని స్వీకరించి చెల్లెళ్ళకుచెల్లించిన కట్నపుసొమ్మును నాన్న ఖజానాకు భర్తీ చెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేకపోతే ఆరేళ్లచదివిన డాక్టర్ చదువు వ్యధా ఆయిపోతుంది ఈచదువు పూర్తయిందని సంబరపడ్డానికి వీలులేక పోయింది ఏమంటే శస్త్రచికిత్స పరికరాల దగ్గర్నుంచి కుర్చీ బల్లలు మొదలైన ఆఫీసుపరికరాలను కొనడానికి ఐదారు సంచుల రూపాయలకు నీళ్లు వదులుకోవాలి. లేకపోతే వైద్యవృత్తి దాబుగా విజయవంతంగా కొనసాగదు.

మంజుల ఆశ అంతమైన దగ్గర్నుంచీ నాలో నిరుత్సాహం ప్రవేశించింది, మనస్సు ప్రపంచాన్ని యాంత్రికదృష్టితో చూడడం ప్రారంభించింది. ప్రణయం, విరహం, త్యాగం, వివాహం, సంసార సుఖమూ ఇవన్నీ వట్టి యంత్రం మాదిరిగా జరిగిననాడే మనోవ్యాధి ఉండదనే నిర్ణయానికి వచ్చాను.

మంజుల నాకు దూరమైన నాటినుంచి నా జీవితంలో గడ్డుదినాలు ప్రారంభమయాయి. జీవితములో మాధుర్యం మాయమయింది. ప్రకృతి పిలుపులకు దాసోహంచేసే వట్టినోరులేని జంతువులలోనే నేనూ జమచేయబడ్డాను.

పరీక్షలో ఉత్తీర్ణుడయానని తెలిసిన తరువాత నాన్న, అంతకన్న తొందరగా మా అమ్మా డబ్బు వచ్చే సంబంధంకోసం వెతకటం ప్రారంభించారు. అది యెవరి అదృష్టవశాత్తో నేను చెప్పలేనుగాని మా మేనమామ మునుపటి స్పర్ధలనన్నింటినీ చంపుకుని పెళ్లి కబుర్లమ మాట్లాడ్డానికే నాకంటె ఒకరోజు ముందుగా మా ఇల్లు చేరుకుని మా

# ★★ సౌభాగ్యవతిని ఏవిధంగా స్వీకరించాను?

నాన్న అమ్మ అంగీకారాలని పుచ్చుకున్నాడు. ఇంక నా విషయమంటారో... చెప్తా వినండి.

మా మేనమామ కూతురు సౌభాగ్యవతి నిజముగా పేరుకుతగిన యువతియే! భాగ్యానికి, హోదాకి ఆమె నిజంగా లక్ష్మీ పుత్రికే అయితే ఆమెకు చదువు అబ్బలేదు. అందుకు నేనెంతో బాధపడ్డాను పోనీ చదువు లేకపోతే మరో ఆకర్షణగా ఆమెలో అందమైనా ఉంటే బాగుండును. కాని లక్ష్మీ ప్రసన్నం ఉన్నచోట, లక్ష్మీ దేవి నాట్యపు గలగలలు వినేచోట సౌందర్య దేవతకు స్థానంలేదనే ప్రాకృతికమైన నగ్నసత్యం అంచేత సౌభాగ్యవతి అంటే మొదటినుంచీ నాకు ఏవగింపే'! కాని నేడో! "నన్ను వరించకు నా భాగ్యాన్నే వరించు నీకోరిక నెరవేరుతుంది" అని ఆమె నన్ను వెక్కిరిస్తున్నట్లే వుంది

మా మామకి తన అల్లుడు అధికంగా ఆర్జించే వ్యక్తిగా తయారవడమే అవసరం. అలాంటి స్థితికివచ్చిన అల్లునివల్ల తన కూతురికి ఏలాంటి లోటు వుండదని ఆయనధైర్యం తన కూతురులో అందంలేదనే మాటను ఆయన ఒప్పుకొనకపోయినా నేను అప్పుడప్పుడు నవ్వుతూ అన్న మాటలు ఆయనకు గుర్తులేకపోలేదు. ఆయన మనసులో ఏదో ఒకమూల "కూతుర్ని సరిగ్గా చూస్తాడావీడు" అనే సందేహం దొర్లుతూనేవుంది కాని వైద్యవృత్తిని అవలంబించేందుకు తగిన ధనసహాయాన్ని చేసిన కృతజ్ఞతోనైనా ఈ అల్లుడు తన కూతుర్ని సరిగ్గా చూడకుండా వుంటాడాఅనే నిబ్బరంకూడా ఆయనలో వున్నతంగా మసలుతూనే వుంది.

డబ్బు ఎంతకురూపిగా ఉన్నవధువునైనా ఊర్వశిలా కనిపింపజేస్తుందని లోకం అనుకోవచ్చు. డబ్బుఎంటి మోసాన్నైన కప్పేస్తుందని ప్రపంచం భావింలవచ్చు. డబ్బుఎంతటి పట్టుదలతోను, భీష్మప్రతిజ్ఞలతోను బింకంగా ఉన్న వరుణ్ణయినా లొంగదీయగలదని జగత్తంతా గ్రహించవచ్చు కానినేనువీటిలో ఏఒక్కగుణానికి దాసోహమనలేదంటేమీరునమ్మండి నేడునేను సౌభాగ్యవతికి భర్తను. ఏమిటి ఇలా వ్రాస్తున్నానని మీరు ఆశ్చర్యపడవచ్చు కానినేను చెప్పేకారణాన్ని వింటే నేనుసౌభాగ్యవతిని ఏవిధంగా పత్నిగాస్వీకరించానోమీకు అర్థమౌతుంది.

నేనుఇంకొకఅమ్మాయిని ప్రేమించడం అసాధ్యమైనపని నాలో ప్రాణమున్నంత వరకూ నాగుండెలు కొట్టుకున్నంత వరకూ నాఛాతీపై మంజులకన్నీటిముత్యాలు అంతమవనంతవరకు నేనింకో అమ్మాయిని ప్రేమించడానికి నామనస్సు అంగీకరించదు నాలోనిప్రేమ అంతా మంజుల ఎడబాటుతోనే ఇంకిపోయింది నాప్రణయజ్యోతి మంజులస్నేహం ముగియడంతోనే చల్లారిపోయింది ప్రేమకునాలో మరొకరికి స్థానంలేదు, మంజుల నాహృదయాన్ని దోచుకున్నట్లుగా మరే యువతీ దోచుకోలేదు అయితేఇంక నాలోమిగిలినది కామంమాత్రమే అంచేత మరోయువతిని ప్రేమించలేక పోయినా నాలోరక్త మాంసాలు వున్నంతవరకు నేనుమరోయువతిని కామించగలను రక్తమాంసాల స్వభావానికి మనస్సు గుణానికే చాలా తేడావుంది. వాటిలో ఒకరితొకరికి పొత్తులేదు, అదేవిధంగా నేను సౌభాగ్యవతిని కామించాను! పత్నిగాస్వీకృజతచేయబోతున్నామని పెద్దలు నాకు సౌభాగ్యవతిని అందించారు, ఆవిధంగా వచ్చే యువతుల్ని కామించడం

తప్పితే ప్రేమించగలనా? నాలో మిగిలిన కాసు తృప్త సౌభాగ్యవతి కావాలనే కోరిక - మనస్సు కూడా నవ్వి క మరోప్రణయ దండయాత్రను జరుపలేవు నీప్రేమ అధ్యాయానికి మంగళం పాడుకో?" అని బోధించింది ఈ కారణంచేతనే నేను సౌభాగ్యవతికి భర్తనయ్యాను. ఇప్పుడైనా నేనుడబ్బుకి లొంగిపోయి పెళ్లిని వ్యాపార సంస్థగా మార్చానని మీరు అపోహపడతారా? అపోహ పడకనే నాథీమా! అధీమావల్ల నాకూ ఆనందం!!

ఈనాడు నేనుకాస్తంత ప్రాక్టీసుగల డాక్టర్నే పేరు సంపాదించానూ అంటే అది సౌభాగ్యవతి సంపదే కారణం అని అనాలి. ఆమెతో రోజులు గడిచినకొద్దీ ఆమెలో లేనిఅందం, విద్యలోటుగా కనిపించటంలేదు కామించే కళ్లకు ఇవన్నీ అడ్డురావు కామించే మనస్సుకికూడా ఇవి అసంతృప్తిని కలుగజేయవు. ఇప్పుడిద్దరు పిల్లల తండ్రినికూడా అయాను.

నేను ఆమెపట్ల చూపుతున్న మరొక దారుణం కూడా వుంది. ఎంతగా నేను నరాల ఆకలిని తీర్చుకోడానికే ఈమెను పరిణయమాడి పిల్లల తండ్రి నయినప్పటికీ ఆమెతోకలసి నేను సినిమాకు వెళ్ళలేక పోయేవాణ్ణి. ప్రజల సమక్షంలో నా ప్రక్కన సౌభాగ్యవతి నుంచుంటే ఎందుకో నేనే సహించలేను దీనికి ముఖ్యకారణం ఏమయివుంటుందీఅని దీర్ఘంగా ఆలోచించాను. అందాలనిర్ణయంమీద వ్యాఖ్యానం చేయగల చదువు సంస్కారం నాలోవున్నాయని లోకానికి తెలుసు. అంచేత నా ఎన్నికకు ఈ కురూపి ఎలా నిలబడ గలిగిందీ అని లోకం అనుకుంటుంటే నేను సహించగలనా!

"మన డాక్టరిగారిభార్య చాల అసహ్యంగా వుంటుందనే రిమార్కుని నా ఇంటికివచ్చి మందు తీసుకొని పోడానికి వచ్చిన ఆడరోగులే అంటూండగా నా చెవిని పడింది. ఇలాంటి కోతులగుంపు వుండే సినిమాకి నేను సౌభాగ్యంతో కనిపిపడితే వీరంతా నా ప్రక్కగా కూచున్న నా అర్ధాంగినే చూస్తారుగాని వెండితెరమీద ఎంత విశిష్టత కనబడుతున్నా చూడరు నామిత్రులింటికివస్తే వారికి ఆమెను పరిచయంచేయకం తప్పదు అలాంటప్పుడు నాలో పైభయం తొంగిచూస్తూనే వుంటుంది

నేనామెపట్ల యిట్లా వ్యవహరిస్తానని సౌభాగ్యంకు కొంచంగా తెలిసినప్పటికీ ఆమెమాత్రం నా దుర్బలద్వాని గుర్తించి ఏమీ అనుకోదు ఆమె నాపై ఎంతోవాత్సల్యాన్ని కురిపిస్తుంది. ఆమె చూపేది ప్రేమ అని అనను. వాత్సల్యమే అంటాను. నేనూ ప్రేమగా వ్యవహరించిననాడే ఆమెదీ ప్రేమే అని అనగలుగుతాను ఆమె నాపట్ల ప్రేమను ఎందుకు చూపదూ? యుక్తవయస్సులోనే నన్ను పెండ్లాడి నాయువ్వనాన్నంతనీ అనుభవించి సుఖపడుతోంది నాకు హోదా, గౌరవము, పలుకుబడి, సంపదన్నీ వచ్చాయి తన పురుషుడికి యింతకంటె ఎక్కువ క్వాలిఫికేషన్సు కావాలని స్త్రీ కోరుకుంటుందా నాతో యెంతోకాలము మాట్లాడదామని ఆమె కోరుతూంటుంది కాని ఆమె సంభాషణ యెప్పుడూ మామూలి చపటాలను దాటిపోలేదు ప్రపంచంలో యెన్నెన్నో క్రొత్త సంగతులు పుడుతూంటాయి వాటిగురించి వచ్చే చర్చలకి నాకానందం కాని నేను అందుకునోచుకోలేను మంజుల అంటే మా చర్చలో మంజులా ప్రదమైన మేలిఘట్టాలెన్నో మాకు ఎదురయేవి- సౌభాగ్యవతి వేసే ప్రశ్నలకు అమె నన్నేదోపలకరించడం కోసమే చెప్పినమాటలకి నిజంగా నాలో కోపంవచ్చేది. ఆమె మౌనంవహించి ఉంటే ఎంతో బాగుంటుందనిపించేది. మౌనంగా ఉన్నంత మాత్రాన సంసార సుఖానికి తద్వారా ఎదురయే సంతానానికి లోటు కలిగించలేక పోతున్నప్పుడు ఆమె నోరువిప్పి నన్నెందుకు కోపిష్ఠిగా చేయడం అనిపిస్తుంది. విద్యావిహీనత సంస్కారవిహీనత నృత్యంచేస్తున్న ఆమెముఖాన్ని చూడ్డంతోనే నాకు కోపం ఇరిగిపోయి నవ్వుపొంగి వచ్చేది.